క్లుప్తంగా

బుద్ధుడి మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి: సమస్త మానవాళికి శాంతి, కరుణ, మైత్రి మార్గాన్ని చూపిన గౌతమ బుద్ధుడి మార్గంలో నడవాలని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుండే సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సామ్రాట్ అశోక బుద్ధ విహార్‌లో వర్షవాస్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాయక్‌వాడ్ అనిల్, సిద్ధార్థ్, సోన్‌కాంబ్లే ప్రదీప్, దివ్య, రంబాబాయి, విజయమాల, అంజలి, జ్యోస్ బాయి పాల్గొన్నారు.

బ్యాంక్ సిబ్బందిని నియమించాలి

తలమడుగు: మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో సిబ్బందిని నియమించాలని బుధవారం ఖాతాదారులు నిరసన వ్యక్తం చేశారు. సరైన సిబ్బంది లేక బ్యాంకు వచ్చి తిరిగి వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాలు నేరుగా బ్యాంకు బదిలీ కావడంతో డబ్బులు డ్రా చేసేందుకు ఇబ్బంది పడుతున్నామన్నారు. బ్యాంక్ అధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు.

సచిన్ భావుసాతేకు ఘన స్వాగతం

గుడిహత్నూర్: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన అన్నాభావుసాతే జయంతి కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వెళ్తున్న అన్నాభావు సాతే మనువడు సచిన్ సాతేకు మండల కేంద్రంలో అన్నాభావుసాతే అసోసియేషన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు, ప్రజాప్రతినిధులు ర్యాలీగా వెళ్లి అన్నాభావుసాతే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ జాదవ్ సునీత, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, బండారి రవీందర్, గన్నోజీ శ్రీనివాస్, జాదవ్ రమేశ్, గజానంద్, బాలాజీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

పంట సాగుపై రైతులతో చర్చ

ఉట్నూర్‌రూరల్: జొన్న పంటలో విలువ ఆధారిత పరిశోధనలో భాగంగా జగిత్యాల జిల్లా పొలాసా వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రజిని దేవి ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ రైతువేదికలో రైతులతో చర్చాగోష్ఠి నిర్వహించారు. జొన్న సాగు వివరాలు, ఖర్చు, సాగులో వచ్చే సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాథోడ్ గణేశ్, నర్సాపూర్ సర్పంచ్ పెందూర్ కళావతి, ఎంపీటీసీ సముద్రబాయి, పరుశురాం, జ్యోతిరాం, రైతులు విఠల్, చంద్రశేఖర్, ఏఈవోలు జయశ్రీ, రంజిత్, రవీందర్, మహేశ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

కైలాస్‌నగర్: రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని సుందరయ్య నగర్‌లో గల బుద్ధవిహార్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వం పౌర హక్కులను కాపాడేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఉట్నూర్‌రూరల్: విదార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్‌ను చేతులారా నాశనం చేసుకోవద్దని ఉట్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పావనికుమారి విద్యార్థులకు సూచించారు. కళాశాల ఎదుట యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ ఫ్రీజోన్ కమిటీని ప్రిన్సిపాల్ అధ్యక్షతన నియమించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్, గణేశ్, ఎలత, తిరుపతి, వినోద్, సువర్ణ, సుజాత, నవీన్ పాల్గొన్నారు.

'గడప గడపకూ కాంగ్రెస్'

ఉట్నూర్‌రూరల్: మండలంలోని మత్తడిగూడ, రాంపూర్, గుట్టగూడ గ్రామాల్లో టీపీసీసీ ఆదివాసీ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్ పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, సునీల్‌జాదవ్, సిరాజొద్దిన్, శేషు, కలీం, సోహెల్ పాల్గొన్నారు.

పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలి

ఇచ్చోడ: రానున్న ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేత రమేశ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే పద్మశాలి శంఖారావం పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పద్మశాలి శంఖారావాన్ని పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కన్వీనర్ జక్కుల సత్యనారాయణ, కామన్‌విఠల్, బొమ్మకంటి రమేశ్, చిలుక విలాస్ పాల్గొన్నారు.

కోర్టకు కొత్త కళ


కొత్తగా వేసిన బీటీరోడ్డు

- ఏళ్ల నిరీక్షణకు తెర
- రూ. 3.66 కోట్లతో బీటీరోడ్డు
- నాణ్యతపై గ్రామస్తుల ఆందోళన

జైనథ్: మండలంలోని కోర్ట గ్రామం కొత్త కళ సంతరించుకోనుంది. రూ. 3.66 కోట్లతో బీటీరోడ్డు మంజూరు కాగా.. ప్రస్తుతం ప్రనులు కొనసాగుతున్నాయి. దీంతో గ్రామస్తుల ఏళ్ల కళ నెరవేరనుంది. పెన్‌గంగ నదీ తీరంలో, కోర్ట– చనాఖా బ్యారేజీ సమీపంలో ఉన్న గ్రామానికి ఏళ్లుగా సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. వాస్తవానికి 2014లో బీటీరోడ్డు పనులు చేపట్టినప్పటికీ అప్పట్లో పనుల్లో నాణ్యత లేకపోవడం, కోర్ట– చనాఖా బ్యారేజీ కోసం భారీ వాహనాలు ఈరోడ్డు గుండా వెళ్లడంతో కంకర తేలి, భారీ గుంతలు ఏర్పడ్డాయి. అప్పటి నుంచి ఈరోడ్డు నిర్మాణానికి మోక్షం లభించలేదు. దీంతో ఏళ్లుగా గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అయితే గత రెండు నెలలుగా బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కోర్ట గ్రామానికి కొత్త కళ రానుంది.

4.75 కిలోమీటర్లు 3.66 కోట్లు

గిమ్మ గ్రామం నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోర్ట గ్రామానికి వెళ్లే పీఆర్ రోడ్డు దుస్థితి అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు విన్నవించారు. అయితే కోర్ట– చనాఖా బ్యారేజీకి సైతం ఇదే రోడ్డు గుండా భారీ వాహనాలు వెళ్లాల్సి ఉండడంతో అప్పట్లో అధికారులు వేసిన రోడ్డు గుంతలమయంగా మారింది. పనులు కొలిక్కి వచ్చే వరకు తాత్కాలిక మరమ్మతులతో నెట్టుకొచ్చారు. అయితే ప్రస్తుతం కోర్ట– చనాఖా బ్యారేజీ పనులు కొలిక్కి రావడంతో, అధికారులు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు నెలలుగా పనులు చేపడుతుండడంతో త్వరలోనే రోడ్డు పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

నాణ్యతపై సర్వత్రా విమర్శలు..

రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిందంటూ గ్రామస్తులు, కొంతమంది నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా నిర్మించే రోడ్డుపై బీటీ మందం చాలా తక్కువగా ఉందని, దీంతో ఇప్పుడే పగుళ్లు తేలాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో నిర్మించిన రోడ్డు కూడా, ప్రారంభించిన ఆరు నెలలకే గుంతలతో నిండిపోయిందని, అధికారుల స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతపై ఆందోళన వద్దు

బీటీరోడ్డు నాణ్యతపై గ్రామస్తులు ఆందోళన చెందవద్దు. ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. బీటీ మొదటి లేయర్ సెట్ కావడానికి టైం పడుతుంది. దీనిపైన మరో బీటీ లేయర్ వేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు 75 శాతం పనులు పూర్తయ్యాయి. త్వరలోనే నాణ్యతతో మిగిలిన పనులు పూర్తి చేస్తాం.

– హరీశ్, పీఆర్, ఏఈ

విద్య అభ్యున్నతికి పెద్దపీట

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

బేల: సీఎం కేసీఆర్ విద్య అభ్యున్నతికి పెద్దపీట వేశారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో రూ.2.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బడుగు బలహీనవర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసి విద్య అవకాశాలను మెరుగుపర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్య కోసం రూ.20 లక్షల ఆర్థిక సాయం చేస్తుందని, నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ,, ప్రత్యేకాధికారి గేడం నవీన, సర్పంచ్ ఇంద్రశేఖర్, తన్వీర్‌ఖాన్, తాక్రే గంభీర్, సతీష్ పవార్, సంతోష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయా పార్టీలకు చెందిన పలువురు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడలో జరిగిన చేరికల కార్యక్రమానికి హాజరయ్యారు. అన్నివర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, ఇజ్జగిరి నారాయణ, అలాల్ అజయ్, స్వరూపరాణి, మమత, అశోక్, భూమన్న, సంజయ్, శంకర్, సాజిద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

ప్రభుత్వం అర్చకుల వేతనాన్ని రూ.10వేలకు పెంచడం పట్ల అర్చకులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నను ఘనంగా సన్మానించారు. బుధవారం జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్, వెంకట్‌రావు, గోవింద్‌రావు, శంకర్ పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

శివాలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

ఆదిలాబాద్: పట్టణంలోని సంజయ్‌నగర్ శివాలయంలో ఎమ్మెల్యే జోగురామన్న దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని శివలింగానికి వెండితో చేసిన నీలకంఠుడి ముఖాకృతిని అలంకరించారు. ఇందులో కాలనీ కౌన్సిలర్ బడాల సుజాత, కాలనీవాసులు సతీశ్, సుభాష్, శైలేందర్, సృజన్ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో..


ఇంద్రవెల్లి: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

తాంసి: మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి మహిళలతో కలిసి ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షాబంధన్ కానుకగా గ్యాస్ ధరలను తగ్గించడంతో స్థానిక బస్టాండ్ వద్ద మహిళలు, బీజేపీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పడాల పోచ్చన్న, నర్సారెడ్డి, విలాస్, అశోక్, సావిత్రి, మమత, లక్ష్మి పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: బీజేపీ ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించడంపై ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్, మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఉస్కమొల్ల దేవిదాస్, రాజేశ్వర్, వెంకటేశ్, రవి, భూపతి, శ్రీకాంత్, లింగన్న, రమేశ్, గంగాధర్ , సత్తన్న పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

ఇంద్రవెల్లి: పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆడపడచులకు కానుకగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను తగ్గించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం భీంరావ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, అడప్ చంపత్‌రావ్, ఆరెల్లి రాజలింగు, దిలిప్ మోరే, మస్కే రాజువర్ధన్ పాల్గొన్నారు.

బూత్‌స్థాయి అసిస్టెంట్లను నియమించాలి


మాట్లాడుతున్న ఆర్డీవో జీవారెడ్డి

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు నమోదుపై ఆర్డీవో జీవారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని పార్టీల వారు బూత్‌స్థాయి అసిస్టెంట్లను నియమించాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు.

'బీఆర్ఎస్‌ను నమ్మి మోసపోవద్దు'

ఇంద్రవెల్లి: బీఆర్ఎస్‌ను నమ్మి ప్రజలు మోసపోవద్దని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలు, దళితులను, బీసీలను మైనారిటీలను మోసం చే సిందన్నారు. జాన్సన్‌నాయక్‌ను ఆదివాసీ గ్రామాల్లో తిరగనివ్వద్దన్నారు. ముత్నూర్ గ్రామస్తులు కాంగ్రెస్ చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు జహీర్, నాయకులు సోన్‌కాంబ్లే జితేందర్, సోమసే వెంకట్‌రావ్, జైవంత్‌రావ్, మడావి భీంరావ్, మానిక్‌రావ్, ఆత్రం కల్యాణ్, బాబాసాహెబ్, బాలాజీ, నగేశ్ పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్


బోథ్: నాగభూషణం పాఠశాలలో..


సిరికొండ: రాఖీ ఆకారంలో విద్యార్థులు

ఇంద్రవెల్లి: మండలంలోని అందునాయక్‌తండాలో బుధవా రం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో దుర్గమాత జ్వాలముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు, పెద్దలు చేసిన నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో దుర్గమాత జ్వాలముఖి ఆలయ మహరాజ్ రాంసింగ్‌బాబా, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, గ్రామ పెద్దలు బద్దుసింగ్, గోబి సింగ్, రాజునాయక్, చందర్‌సింగ్, షేర్‌సింగ్ పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు రాఖీ అక్షరాల్లో కూర్చుని రాఖీ పండుగ జరుపుకున్నారు. పోన్నలోని వివేకనందా పాఠశాల విద్యార్థులు పోలీసులకు రాఖీ కట్టారు.

బోథ్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్, నాగభూషణం పాఠశాలలో విద్యార్థులు రాఖీలు కట్టారు. సొనాలలోని వివేకానంద పాఠశాల చిన్నారులు రైతుల ఇళ్లకు వెళ్లి రాఖీ కట్టారు. ఆదర్శ పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు రాఖీలు కట్టారు.

మార్కెట్‌లో రాఖీ సందడి

ఉట్నూర్‌రూరల్: అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో ఘనంగా జరుపుకుంటున్నారు.. బుధవారం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు రాఖీలు కొనుగోలు చేయడంతో మార్కెట్ సందడిగా మారింది. ఎటూ చూసినా.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాఖీ దుకాణాలతో మార్కెట్ కిటకిటలాడింది.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

ఎదులాపురం: అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధిక వర్షాలతో జిల్లాలో సుమారు 60వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారుల ప్రాథమిక అంచనాలు తెలుపుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సర్వేకు ఆదేశాలు ఇవ్వకపోవడంతో క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన జరగలేదన్నారు. ఒక్కో రైతు ఎకరానికి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, లంకా రాఘవులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, టీఏజీఎస్ రాష్ట్ర నాయకులు పూసం సచిన్ పాల్గొన్నారు.

'ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా'

తాంసి: ప్రజలు ఆదరించి గెలిపిస్తే బోథ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని గుబిడి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు డప్పులచప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కరంజి(టి), కరన్‌వాడీ, టెక్డిరాంపూర్, గోముత్రి, ఇంద్రానగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, భీంపూర్ వైస్ ఎంపీపీ లస్మన్న, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డి, లింబాజీ, అనిల్, గంగారం, నరేందర్, ప్రతాప్, కేదారేశ్వర్ రెడ్డి, అఫ్రోజ్, రజనీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.


గుబిడిలో పర్యటిస్తున్న అనిల్ జాదవ్

ఆలయంలో అనిల్‌జాదవ్ పూజలు

తలమడుగు: మండలంలోని దేవపూర్ శబరిమాత ఆలయంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ అబ్దుల్లా, కేదారేశ్వర్ రెడ్డి, తిరుమల గౌడ్, పండురంగ్, రమాకాంత్, వెంకట్‌రావ్, శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కల్యాణలక్ష్మి

గుడిహత్నూర్: కల్యాణలక్ష్మి పథకం పేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. స్థానిక రైతువేదికలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం 52 మంది లబ్ధిదారులు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భరత్, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, తహసీల్దార్ కవితారెడ్డి, డీటీ భాగ్యలక్ష్మి, కరాడ్ బ్రహ్మానంద్, కేంద్రే జ్ఞానేశ్వర్, షగీర్‌ఖాన్, మెస్రం జలేందర్, వినోద్, మాధవ్ కేంద్రే, సలీంఖాన్, ఫడ్ దిలీప్, జంగు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాపురావు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన మణికంఠకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 12 వేల చెక్కును ఎమ్మెల్యే బాపురావు ఆదిలాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. పేదవారికి అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, బోథ్ వైస్ ఎంపీపీ లింబాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోశెట్టి, మహమూద్ పాల్గొన్నారు.

'నిరుద్యోగులపై లాఠీచార్జి సరికాదు'

ఆదిలాబాద్‌టౌన్: టీచర్ పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు హైదరాబాద్‌లో శాంతియుతంగా నిరసన చేపడితే పోలీసులు లాఠీచార్జి చేయడం సరికాదని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ ఒక ప్రకటనలో అన్నారు. భావితరాలకు పాఠాలు బోధించే అభ్యర్థులను లాఠీతో చితకబాదుతారా అని ప్రశ్నించారు. 13,086 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

నేరడిగొండ: విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన చేస్తున్న నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు సోనయ్య హీరాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ (టీఆర్‌టీ) ప్రకటించాలని డిమాండ్ చేశారు. 13,086 పోస్టులు భర్తీ చేయాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, గంధం నవీన్, చొక్కపల్లి రాములు, ధర్మపురి రాఘవులు, బాక్రే శేఖర్, పరశురామ్, తీగల ప్రకాశ్, సాబ్లే ప్రకాశ్ పాల్గొన్నారు.


నేరడిగొండ: మాట్లాడుతున్న హీరాసింగ్

బోథ్: విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన చేసిన నిరుద్యోగులపై లాఠీఛార్జి చేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 13,086 పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లాడేవార్ తుకారం, జక్కుల వెంకటేశ్, బోరే రవీందర్ పాల్గొన్నారు.

'గెలుపే లక్ష్యంగా పని చేస్తాం'

నార్నూర్: కాంగ్రెస్ టికెట్ ఎవరికీ వచ్చినా.. గెలిపే లక్ష్యంగా పని చే స్తామని కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా శ్యాంనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రజాసేవ చేసేందుకే ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయంలోకి వచ్చానని అన్నారు. పార్టీ ఎటువంటి బాధ్యతలు అప్పగించిన చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానన్నారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు యునుస్‌ఖాన్, లోఖండే దేవురావు, కై లాస్ జాదవ్, డిగాంబర్ చౌహాన్, కరీంఖాన్, జాకురుల్లాఖాన్ పాల్గొన్నారు.


శ్యాంనాయక్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సమాచారం

ఇంటర్ ఓపెన్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ ఓపెన్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ తెలిపారు. 15 సంవత్సరాల పైబడి, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 31 లోపు కళాశాల్లో సంప్రదించాలని కోరారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో 50 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. గర్భిణులకు కేసీఆర్ కిట్లు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్, హెల్త్‌అసిస్టెంట్లు రాథోడ్ కైలాస్, రాజ్ కిరణ్, సుభాష్, ఏఎన్ఎంలు తులిసి, పార్వతి, కమల పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆదిలాబాద్‌టౌన్: ఇటీవల వాగులో పడి మృతిచెందిన రిమ్స్ పీజీ వైద్య విద్యార్థి బుక్య ప్రవీణ్ కుమార్ కుటుంబానికి రిమ్స్ వైద్యులు అండగా నిలిచారు. బుధవారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.60 వేల నగదు అందించడంతో పాటు రూ.10 లక్షల పోస్టల్ ఆర్డీ డిపాజిట్ చేయించారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, వైద్యులు ఇద్రిస్ అక్బాని, తిప్పే స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

బోథ్: మండలంలోని సొనాల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు నెలలో వంద శాతం హాజరైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రడాపు మధుసూధన్ ప్రోత్సాహక బహుమతులు బుధవారం అందజేశారు. వంద శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు గాజుల గీతావాణి, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూలాజీ బాబా జయంతి

తలమడుగు: మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరంలో బుధవారం సద్గురు పరమహంస పూలాజీ బాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పూలాజీ బాబా చూపిన మార్గంలో నడవాలన్నారు. నాయకులు కటిపెలి సురేశ్‌రెడ్డి, నీలగిరి అశోక్, సునీత రెడ్డి, అనిత రెడ్డి, నారాయణ రాకేశ్, రాధమ్మ, భోజమ్మ, నారాయణ పాల్గొన్నారు.